

నృత్య పోటీల్లో జ్ఞానాంబిక విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రభుత్వం నిర్వహించిన సృజనాత్మక, సాంస్కృతిక పోటీల్లో మదనపల్లె జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. గత నెల రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జోన్లలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో తిరుపతిలో నిర్వహించిన పోటీల్లో అర్హత సాధించిన జ్ఞానాంబిక విద్యార్థులు విజయవాడలోని తుమ్మల కళాక్షేత్రంలో టూరిజం శాఖ మంత్రి రోజా సమక్షంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లంబాడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వీరు ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్ ఎస్.రమాదేవి, డాన్స్ మాస్టర్ సురేష్ అభినందించారు.



నృత్య పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు : 'సిటు'



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షులు టి.హరీంద్రనాథ్‌శర్మ

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవాలంటే ఐక్య పోరాటాలే శరణ్యమని, కార్మికులందరూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరశించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు టి.హరీంద్రనాథ్‌శర్మ, పి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాలులో సిఐటియు మండల మహాసభ సిఐటియు జిల్లా నాయకులు డి.ఆర్.మధురవాణి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీన వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తెలిపారు. స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని తెలిపారు. ఆటో, బిల్డింగ్, హమాలీ వర్కర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను తమ హక్కుల కోసం పోరాటాలు చేయకుండా అనిచి వేస్తుందని పేర్కొన్నారు. అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో స్కీమ్ వర్కర్లకు ఇనున్న జీతాలు ఏమాత్రం చాలడం లేదని వీరందరికీ కనీన వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో రంగంలో పనిచేస్తున్న ఆటో కార్మికులకు పోలీసుల వేదింపులు, జరిమానాలు విధించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తే ప్రమాదవశాత్తు మరణించిన వారికి దీని ద్వార వారి కుటుంబ పోషణ భారం కాకుండా ఉంటుందని తెలిపారు. అనంతరం మదనపల్లె మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎ.వెంకటేష్, కార్యదర్శిగా జి.గంగాదేవిలతో పాటు 11 మంది సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు డి.ప్రభాకర్‌రెడ్డి, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, ఆశా యూనియన్ అధ్యక్షులు జయమ్మ, బిల్డింగ్ యూనియన్ నాయకులు వెంకటేష్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ రావు, సంఘమిత్ర నాయకులు శ్వేత, అన్ని యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - సంబేపల్లె (రాయచోటి)

జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సంబేపల్లి మండలంలోని నాగిరెడ్డిగారిపల్లె, గుట్టపల్లె గ్రామ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్మాణాలకు సంబంధించి సిమెంటు, స్టీలు, ఇసుక సకాలంలో ఇవ్వనున్నామని లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల పూర్తి చేసుకునేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడూ పరిష్కారం చూపాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణులున్నారు, ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు, పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఎఎన్ఎంకు సూచించారు. బాలింతలు, గర్భిణులలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి పాఠశాలలో చదివే చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. జగనన్న గోరుముద్ద, మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలలో ఎలా అమలు అవుతుందని, మెనూ ప్రకారం సమయానికి భోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను కలెక్టర్ వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేలా పాఠశాలలను తరచూ సందర్శించాలని వారికి సూచించారు. యుద్ధ ప్రాతిపదికన వాలంటీర్ల చేత ఆయుష్మాన్ భారత్, ఇకెవైసి పూర్తి చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఇకెవైసిలో రోజురోజుకూ పురోగతిని కనిపించాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, గడువు దాటి ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. మ్యుటేషన్ అర్జీలను రిజెక్ట్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, రైతు భరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ఎస్ఎల్‌ఏ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. గుట్టపల్లి గ్రామ సచివాలయంలో కలెక్టర్ మొక్కలు నాటారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై అక్కడి ప్రజా ప్రతినిధులు, ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరిబాయ్, ఎంపీడీవో నరసింహులు, నాగిరెడ్డిగారిపల్లె గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్ రెడ్డి, గుట్టపల్లె సర్పంచ్ చిదంబరంరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

రూ.వంద కోట్ల అభివృద్ధి సాధించాం : ఎపిజిబి ఆర్ఎం

ప్రజాశక్తి - పుల్లంపేట

రీజియన్ పరిధిలో రూ.వంద కోట్ల అభివృద్ధిని సాధించామని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు పథకాల గురించి డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత గురించి సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎలా అవగాహనతో ఉండాలని తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివిధ రుణ పథకాల గురించి వ్యవసాయ అనుబంధ రుణాల ఆవశ్యకత గురించి పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల గురించి గ్రామీణ బ్యాంక్ సేవల గురించి మొదలైన వాటి గురించి వివరించారు. పుల్లంపేట గ్రామీణ బ్యాంక్ శాఖ రూ.100 కోట్ల వ్యవసాయ వృద్ధి సాధించి మన రీజియన్‌లోనే అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఖాతాదారులకు వివిధ రకాల సేవలు అందించడంలో ప్రధాన స్థానంలో ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాజాత వారు నిర్వహించిన వీధి నాటకంలో బ్యాంకు పథకాల గురించి లఘు నాటిక ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. బ్రాంచ్ మేనేజర్ మూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తమ బ్యాంకు నందు డిపాజిట్లపై అత్యధికంగా 7.60 శాతం వడ్డీ ఇస్తున్నామని గృహ రుణాలపై తక్కువ వడ్డీ ఇస్తున్నామని తెలియజేశారు. అర్హులైన ఖాతాదారులకు రుణ సౌకర్యం కల్పించడం, తమ బ్యాంకు ఎల్లవేళలా ఖాతాదారుల క్షేమమే మా బ్యాంకు దేయం అని మేనేజర్ తెలియజేశారు. ఖాతాదారులే మా దేవుళ్ళు అని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ శేషుబాబు, విజయ్ కుమార్, శశికళ, జగ్గు బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎపిజిబి ఆర్ఎం వెంకటరమణ

సంపద కేంద్రాలను నిర్లక్ష్యం చేయొద్దు : డిపిఒ



చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఒ ధనలక్ష్మి

ప్రజాశక్తి-కురబలకోట

చెత్త నుండి సంపద కేంద్రాలను పట్టించుకోకుండా ఎందుకంత నిర్లక్ష్యమని జిల్లా పంచాయితీ అధికారి ధనలక్ష్మి గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై మండిపడ్డారు. బుధవారం ఆమె మండల కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పంచాయతీ రాజ్ శాఖలో ఉన్న గ్రామ సచివాలయాలు,సీసీ రోడ్స్, డ్రైనేజీ వంటి పనులు నాణ్యతపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం లో డ్రైనేజీ, సీసీ రోడ్స్ సమస్య లేకుండా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జగనన్న స్వచ్ఛ సంకల్పం, గ్రామ పంచాయతీ, సచివాలయాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానంతరం అంగళ్లులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కావున అధికారులు సంపద కేంద్రాలపై దృష్టి పెట్టి సంపదను సృష్టించాలని పేర్కొన్నారు. వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. సంపద కేంద్రాలను ఎలా గాలికి వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు. అనంతరం మండలంలోని కురబలకోట, అంగళ్లు నందుగల చెత్త నుండి సంపద తయారీ కేంద్రములను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, ఎంపిపి దస్తగిరి, డివిజనల్ పంచాయతీ అధికారి జయ కుమారి, విస్తరణ అధికారి సుకుర్, ఎంపిడిఒ దిలీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ఓ ప్రయివేట్ స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న అధికారులు

స్కానింగ్ సెంటర్లలో వైద్యాధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-పీలేరు

ఏబిడ్డైనా ఒకటేనని అడబిడ్డను రక్షిద్దామని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ తెలిపారు. బుధవారం పీలేరు పట్టణంలోని ప్రవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న స్కానింగ్ కేంద్రాలను అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల బృందం ఆకస్మిక తనిఖీ చేశారు. మౌర్య ఆసుపత్రి, స్టార్ లైట్ ఆసుపత్రి, ఎస్.కె.ఆర్ ఆసుపత్రి, మాధవి ఆసుపత్రితో పాటు మరికొన్ని ప్రవేట్ ఆసుపత్రుల్లో తనిఖీ చేసి, అవసరమైన నిబంధనలకు అనుగుణంగా స్యానింగ్ నిర్వహిస్తున్నదీ, లేనిది పరిశీలించి ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్యాధికారులకు, పారామెడికల్ సిబ్బందికి స్యానింగ్ విధుల నిర్వహణలో నిబంధన ఉల్లంఘిస్తే చట్టం, అందులోని అంశాలు, నిబంధనలు,రూల్స్, మొదలగు అంశాలు తెలియజేశారు. రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను, నిబంధన అంశాలను స్కాన్ సెంటర్ రిసెప్షన్ కౌంటరులో అందరికి కనిపించెలా ఉంచాలని, స్కానింగ్ కేంద్రంలో రికార్డులు, రిపోర్టులు శాస్త్రీయంగా నింపాలని, "బేటీ బచావో– బేటీ పడావో" నినాదానికి అందరమూ అంకితమౌతూ, లింగనిర్ధారణ చట్ట రీత్యా నేరమన్న అంశాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారిని దేవశిరోమని, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్టర్ సతీష్ కుమార్, టిబి పర్యవేక్షకులు మోహన్, పవన్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజల వద్దకే పాలన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బి.కొత్తకోట

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో పాలనను ప్రజల వద్దకే తీసుకెళ్లామని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దతిప్పసముద్రం మండలంలో ఆయన పర్యటించారు. తుమ్మరకుంటలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయ భవనం,రైతు భరోసా కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,ఈ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో సమస్యల సత్వర పరిష్కారం సాధ్యపడుతోందన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గిరిధర్, ఎంపిపి మహమ్మద్, జడ్‌పిటిసి శివన్న,కొండ సిద్ధార్థ, ముసలికుంటరెడ్డి శేఖర్ రెడ్డి, చెట్లోళ్లపల్లి వెంకటరెడ్డి వైసిపి నియోజకవర్గ మహిళా కన్వీనర్ అనిత చక్రవర్తి, సర్పంచ్ సందీప్ రెడ్డి, మడుమూరు సర్పంచ్ నాగరత్న భాస్కర్ నాయుడు, రామకృష్ణ, ఎంపిటిసిలు నాగార్జున రెడ్డి, సయ్యద్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ భాష, మల్లెల మాజీ సర్పంచ్ వెంకట్,వెంకట రెడ్డి, ఎస్ఎస్ ఫయాజ్, సంకు సబ్జీ,నక్క మహేష్, పవన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ఆధార్ అనుసంధానం తప్పనిసరి

ప్రజాశక్తి-రామాపురం

ప్రతి ఒక్క ఓటరూ ఓటు కార్డుకు ఆధార అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని తహశీల్దార్ సత్యానందం, ఎంపిడిఒ హైదర్‌వల్లి సూచించారు బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో బిఎలఒల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటర్ తమ ఓటర్ కార్డుకు ఆధార్ నంబరును తప్పనిసరిగా అనుసంధానం చేయించుకోవాలని, లేని పక్షంలో ఓటు హక్కును కోల్పోతాడని తెలిపారు బిఎల్ఒలు తప్పనిసరిగా అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాల నుంచి వారు ఓటు నమోదు చేసుకోవచ్చని వారికి తెలిపారు కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అరవింద కిషోర్ ఆర్ఐ రవికుమార్, బిఎల్ఒలు పాల్గొన్నారు.

ఎఫ్‌పిఒసి సెంటర్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలో బుధవారం ఎఫ్‌పిఒ కలెక్షన్స్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. నిర్మాణం, విధివిధానాల గురించి సమావేశం నిర్వహించారు. వెలుగు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం కలెక్షన్స్ సెంటర్‌కు నిర్మాణానికి సర్పంచ్ నీలుఫర్ భూమిపూజ చేశారు.రూ.పది లక్షల అంచనాతో ఈ సెంటర్‌ను నిర్మిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసి ఈ సెంటర్ ద్వారా అమ్మకాలు చేస్తారన్నారు. అనంతరం జగన్ జన్మదినం సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ షబానాఫాతిమా ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమాలలో ఉద్యానవనాధికారిణి తేజస్విని, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్, ఎఫ్‌పిఒ రామ్ రాజ్ పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ నీలుఫర్

బాధితునికి ఎమ్మెల్యే రూ.50 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మరోమారు తన ఔదార్యాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలోని పెద్దతిప్పసముద్రం మండలం, పోతుపేట గ్రామానికి చెందిన పెద్దరెడ్డప్ప కుమారుడు కోటలోని నారాయణస్వామి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కూలీ పనులు చేసుకుని జీవించే వారి కుటుంబం నారాయణస్వామికి వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడేవారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో బుధవారం రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించారు. మా బిడ్డ వైద్యానికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట కొండా సిద్దార్థ్, ముసలికుంట రెడ్డిశేఖర్ రెడ్డి, బూర్లపల్లి మాజీ సర్పంచ్ చిన్నిపల్లి, వెంకట రెడ్డి, సర్పంచులు మడుమూరు సర్పంచ్ నాగరత్న భాస్కర్ నాయుడు, రామకృష్ణ, నాయకులు, మల్లెల మాజీ సర్పంచ్ వెంకట,చెట్లోళ్లపల్లి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే

అదనపు పంచాయతీ కార్యదర్శిగా పెంచలయ్య

పుల్లంపేట: మండల పరిధిలోని జాగువారిపల్లి సచివాలయ పంచాయతీ కార్యదర్శిగా పెంచలయ్య బుధవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పచ్చదనం పరిశుభ్రత సీజనల్ వ్యాధులు ప్రభలకొండ శానిటైజేషన్ చేయాలని తెలియజేశారు. పంచాయతీలోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సిబ్బందికి తెలియజేశారు.



బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల

ప్రభుత్వ విప్‌చే బస్ షెల్టర్ ప్రారంభం

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

పట్టణంలోని ప్రయాణికుల సౌకర్యార్థం టోల్‌గేట్ సెంటర్ వద్ద బస్ షెల్టర్ ఏర్పాటు చేశామని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మండల వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి రూ.లక్షల సొంత నిధులు ఖర్చు చేసి బాస్ షెల్టర్‌ను నిర్మించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి వైపు వెళ్లే ప్రయాణికులు టోల్‌గేట్ సెంటర్ వద్ద బస్సుల కోసం రోడ్డుపై నిలబడి అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. వారి అసౌకర్యాన్ని గుర్తించి వారికి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించామని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ కొరముట్ల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైసిపి స్టీరింగ్ కమిటీ సభ్యులు వేమన వర్మ,ఉప సర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి సభ్యులు రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, వైసిపి నాయకులు సయ్యద్ ఆదాం, సుధాకర్ రాజు, ఎంపీటీసీ జనార్ధన్ రాజు, సర్పంచ్ లు హరికృష్ణారెడ్డి, రామకృష్ణ కోటకొండ్ల గోపి, సుబ్రహ్మణ్యం రాజు, శ్రీరామ్ వినోద్,రమణారెడ్డి,మురళి, రాజేంద్ర,రాజగోపాల్, రమేష్,నాగేంద్ర పాల్గొన్నారు.

పవర్ ప్రాజెక్ట్‌తో ప్రజలకు భారమే : 'చమర్తి'

ప్రజాశక్తి - రాజంపేట అర్బన్

వీరవల్లి పవర్ ప్రాజెక్టుతో ప్రజలకు, రైతులకు నష్టమేనని టిడిపి సీనియర్ నేత చమర్తి జగన్ మోహన్‌రాజు పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీరబల్లి మండలంలో 1.170 టిఎంసిల నీటిని మాండవ్య నది నుంచి తీసుకొని ఆస్త్రా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.12,787 కోట్ల వ్యయంతో ప్రభుత్వానికి ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించిందన్నారు. మాండవ్య నది ఒడ్డున ఒకటి, పాల కొండపైన మరొక రిజర్వాయర్ నిర్మించడం ద్వారా నీటిని పంపింగ్ చేసే క్రమంలో సైక్లింగ్ ప్రక్రియ ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విద్యుత్ ఉత్పత్తి సమయంలో కనీసం 20 శాతం నీరు ఆవిరి అయిపోతుందన్నారు. ఈ 20 శాతం నీటిని కూడా తిరిగి మాండవ్య నది నుంచి తీసుకుంటారని పేర్కొన్నారు. మాండవ్య నదిలో అందుబాటులో ఉన్న నీరు ఈ పవర్ ప్రాజెక్టుకి సరిపోతుందని అన్నారు. అందుబాటులో ఉన్న నీరంతా ప్రాజెక్టుకే ఉపయోగిస్తే ప్రజల అవసరాలకు, రైతుల పొలాలకు నీటిని ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. విద్యుత్ ఉత్పత్తి చేసి ఇతర రాష్ట్రాలకు అమ్ముకునేందుకు ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కొందరు ప్రభుత్వ పెద్దలకు స్వప్రయోజనం చేకూరుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రజావ్యతిరేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర వ్యతిరేకత ప్రజల నుంచి ఉంటుందని తెలుసుకోవాలని హెచ్చరించారు. వీరబల్లి ప్రాజెక్టు వ్యాపార ప్రయోజనాల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని పేర్కొన్నారు. పర్యావరణం దెబ్బతినడంతో పాటు రైతాంగానికి కూడా నష్టం జరుగుతుందన్నారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పవర్ ప్రాజెక్టు పై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ట్యాబ్‌ల ద్వారా నాణ్యమైన విద్య : కలెక్టర్



విద్యార్థులతో కలెక్టర్ గిరీష, అధికారులు

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య కోసం ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నారని కలెక్టర్ గిరీషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు, వారికి బోధించే ఉపాధ్యాయులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ట్యాబ్‌ల ద్వారా క్లాస్ బయట కూడా 24/7 విద్యార్థులు సబ్జెక్ట్‌ను నేర్చుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. ఇంత వరకు కేవలం స్థితిమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని పేద పిల్లలకు ఒక మంచి మేనమామలా అందిస్తూ వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తూ వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇది అన్నారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్‌లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా మెరుగైన చదువుల దిశగా ప్రభుత్వ ముందుకు సాగుతోందని చెప్పారు. ట్యాబ్ ల ద్వారా కేవలం పాఠ్యాంశ విషయాలను మాత్రమే చూసే అవకాశం ఉందన్నారు. వీటిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వం బైజూస్ కంటెంట్, ట్యాబ్ ల ద్వారా ఒక్కొక్క విద్యార్థిపై రూ. 30 వేల రూపాయలకు పైగా ఖర్చు చేస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకొని పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలన్నారు. ప్రస్తుతం 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2025 విద్యా సంవత్సరంలో సీబీఎస్‌ఈ విధానంలో ఇంగ్లీష్ మీడియంలో 10 వ తరగతి పరీక్ష రాసేందుకు ట్యాబ్‌లు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. కార్యక్రమంలో రాయచోటి మండల ఎంఇఒ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు సైరాబాను, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న శీనురెడ్డి

కళాకారులకు అన్నదానం

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

మండలంలోని గర్నిమిట్ట యలమ్మ ఆలయం వద్ద బుధవారం ఆధ్యాత్మిక ప్రచార కళాకారుల సంఘం వారు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండలం యూత్ కన్వీనర్ గజ్జెల శీనురెడ్డి కళాకారులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కళాకారులకు ఊతమివ్వడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దేవాలయాలు అభివృద్ధికి కళాకారులలో దైవచింతన సాంస్కృతిక కార్యక్రమాలకు నేను ఎప్పుడు సహకారం అందించడానికి ముందుంటానని పేర్కొన్నారు



గుంతలను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

జిల్లా కేంద్రమైనా అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి - రాయచోటి

రాయచోటి జిల్లా కేంద్రమైనా అభివృద్ధి శూన్యమని టిడిపి నియోజకవర్గ నాయకులు మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మదనపల్లె రోడ్డు ఆర్చి నుంచి సుద్దాలవాండ్లపల్లెకు పోయే రహదారిలో నున్న గుంతలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. స్థానికుల కోరిక మేరా సుద్దాలవాండ్లపల్లె రోడ్డు మార్గంలో గుంతలతో దెబ్బతిన్నాయని, సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో నివాసాలు పెరుగుతున్నప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని స్థానికులు ఆయనదృష్టికి తీసుకువచ్చారు. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించాలంటే వళ్లు హూనం అవాల్సిందేనని వాపోయారు. చిన్నపాటి వర్షానికే నీటి కుంటలుగా తలపిస్తున్నాయరన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొన్న మండిపల్లి ప్రజల సౌకర్యార్థం తమ సొంత నిధులతో దెబ్బతిని గుంతలమయం రోడ్డుకు మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట రఘురామ రాజు, సి కె రాజు, నాగరాజు, జయరామ రాజు, నాగార్జున, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రవి, శివారెడ్డి, రాజు, ఆంజనేయులు నాయుడు, సురేష్ నాయుడు, అశోక్ నాయుడు, ఆనంద్, శ్రీను, చిరంజీవి, జయశంకర్,నాగయ్య,మస్తాన్ రెడ్డి, సుబ్బరాజు, శరత్, రెడ్డయ్య నాయుడు, రమేష్ నాయుడు, శివ రామ రాజు, చంద్రమౌళి రాజు, చిన్నప్ప పాల్గొన్నారు.



టిబి రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న డాక్టర్, సిఐ

టిబి రోగులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

టిబి రోగులు ఆత్మశైర్యంతో బలవర్ధకమైన ఆహారం మందులు తీసుకుంటే టిబి నయమవుతుందని లయన్ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో లయన్ అశోక్‌రెడ్డి, లయన్ షేక్ మహమ్మద్, లయన్ శ్యామసుందర్‌రెడ్డి, రెడ్డి కీర్తిరెడ్డి ఆర్థిక సౌజన్యంతో మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టిబి యూనిట్ రోగులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశామని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 30 మంది టిబి రోగులకు నుట్రిషన్ ఫుడ్ అందజేశామన్నారు. వాళ్ళందరికీ నెలకు ఒకసారి చొప్పున 6 నెలల వరకు న్యూట్రిషన్ ఫుడ్ అంజేస్తామని తెలిపారు. అనంతరం సిఐ వరప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు ఎనలేనివని వీళ్ల సేవలను చూసి ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టిబి రోగులకు దాతల సహకారంతో న్యూట్రిషన్ ఫుడ్ అందజేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. తన వంతుగా టిబి రోగులకోసం న్యూట్రిషన్ ఫుడ్ అందజేసేనందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర, లయన్ వెంకట చలపతి, నందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ నీలోఫర్ బేగం, డాక్టర్ సులోచన, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ జీవన్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, టిబి యూనిట్ సూపర్వైజర్ హరి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-ములకలచెరువు

కర్నాటక మద్యం స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ఈబి సిఐ మల్లిక తెలిపారు. సిఐ కథనం మేరకు.. పిటిఎం మండలంలోని మల్లెలలో కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో సిఐ ఆదేశాల మేరకు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో అంజి అనే వ్యక్తి నుంచి 40 కర్ణాటక మద్యం పాకెట్లు, ఒక వాహనం స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కుతరలించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది మణి, పన్నీరునాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నిమ్మనపల్లె : ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మండలంలో జరిగింది. వాల్మీకిపురం మండలం, చింతపర్తి పంచాయతీ ఎర్రగుంట్ల బావికి చెందిన ఎం.రమణ, ద్విచక్ర వాహనంలో బండ్లపై-పారాసు వారిపల్లె మార్గం లో వెళుతుండగా, ముష్టూరు పంచాయతీ పారాసువారి పల్లెకు చెందిన పి.బాలాజీ, ఉప్పరపల్లికి చెందిన దినేష్, ద్విచక్ర వాహనంలో బోయ కొండ నుంచి పారాసువారి పల్లెకు వస్తూ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు



రాజంపేట : కేక్ కట్ చేస్తున్న జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే



మదనపల్లె : రక్తదానం చేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా



పీలేరు : కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు, కార్యకర్తలు అట్టహసంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో కేకుకట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్, ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి, డిఎస్‌పి జి.శివభాస్కర్‌రెడి, పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** జగన్ జన్మదిన వేడుకలను మండల ఎంపిపి నరసింహులు, ఆర్బికే చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిట్టావాండ్లపల్లిలో సర్పంచ్ రెడ్డమ్మ నరేంద్రరెడ్డి, నిమ్మనపల్లి, తవళంలో వైసిపి నాయకులు ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం, శంకర, గంగాధర, రవి, చంద్ర, యుగంధర్ రెడ్డి, డవ్ నాగరాజా, దొర, మౌలాలి పాల్గొన్నారు. **కలికిరి:**స్థానిక క్రాస్ రోడ్‌లో ఎంపిపి నూర్జహం, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి, ముస్లిం మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, గనుల శాఖ డైరెక్టర్ హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు అఘ మొహిద్దీన్, నల్లారి తిమ్మారెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, గంగయ్య, ఎస్టిడి హరి పాల్గొన్నారు. **కలకడ :**జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, కలికిరి మార్కెటింగ్ యార్డ్ కమిటీ చైర్మన్ రవి కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కమలాకర్ రెడ్డి సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. **కొత్తకోట :** పట్టణంలోని భవిత కేంద్రం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పిల్లలకు పండ్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఫయాజ్, భవిత సిబ్బంది నక్కా మహేష్ కుమార్, రామకృష్ణ, సంకు సబ్జీ, పవన్, తుపాకుల ఉమ, సుభాన్, శశి భూషణ్, వెంకట నారాయణ పాల్గొన్నారు. **గుర్రంకొండ:** మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల కన్వీనర్ ముక్తియార్ అలీఖాన్, మండల ప్రత్యేక ఆహ్వానితులు యోగేంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపిపి సీతమ్మ, జడ్‌పిటిసి సమ్రిన్ ముక్తియార్ అలీఖాన్, ఎఎ నాగ శివారెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, సుబ్బయ్య, ఆదినారాయణ, శంకర పాల్గొన్నారు. **పీలేరు:** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమీషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మాద్ ఖాన్, ఎపిఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి మెగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష, జడ్పీటిసి రత్న శేఖర్ రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎండి షఫీ, మొహిద్దీన్, ఏఎంసి చైర్మన్ కడప గిరిధర్ రెడ్డి, వైస్ ఎంపిపిలు హరిత, వెంకటాచలపతి, మండల కన్వీనర్ దండు జగన్మోహన్‌రెడ్డిపాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** పట్టణంలోని 14 వార్డులో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ఎ కరీముల్లా, వార్డు కౌన్సిలర్ షబానా, ఇరిగేషన్ డైరెక్టర్ దండాల రవిచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు రమాదేవి, ఎర్రంరెడ్డి, సుమియా పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** సర్పంచ్ గంగులమ్మ, ఉప సర్పంచ్ కేశవరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. వైసిపి మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్, సైఫుల్లా, ఇలియాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకట్రమణ, నాయకులు చింతల ఆనంద రెడ్డి, నరసింహులు, ఆనంద, మునిభాస్కర్, సాధిక్, రాయుడు, రఘు, షాహెద్, శ్రీనాథ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మినారాయణ రెడ్డి, చెంగల్ రెడ్డి, మెంబర్ శీనా, ఫారుఖ్ పాల్గొన్నారు.**తంబళ్లపల్లి :**మండల కేంద్రంలో వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్ మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి మండల ప్రత్యేక ఆహ్వానితువులు చిన్న రెడ్డి, కోటిరెడ్డిల ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలుఫర్, జమాల్ భాష, పద్మనాభరెడ్డి, రామ్మూర్తి, చంద్రశేఖర్, కరీం, వెంకటరమణారెడ్డి, మెడికల్ షాప్ నారాయణరెడ్డి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్:** జగన్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే నవాజ్బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో రక్త దాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్ పర్సన్ మనుజా, వైస్ చైర్మన్ జింకా వెంకట చలపతి, శమీమ్ అస్లమ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందలూరు:** జగన్ జన్మదిన వేడుకలను ఎంపిపి మేడా విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, విద్యార్థులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఎంపీటీసీ అనుదీప్, వైసీపీ నాయకులు గుణ యాదవ్, శైల కుమార్, ఆర్ముగం విశ్వనాధ్, ఓర్సు శ్రీనివాసులు, మన్సూర్ పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** ఎంపిపి సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య ఆధ్వర్యంలో సిఎం పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షాజహాన్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచులు వెంకటనారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,వెంకటరమణ, రమణయ్య, మాజీ సర్పంచులు రామచంద్ర, కొండా ప్రసాద్ రెడ్డి, దుర్గయ్య, ఉప సర్పంచ్ రాజారెడ్డి పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని జాగువారిపల్లె సచివాలయంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. **రాయచోటి టౌన్ :** పట్టణంలో సిఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వైసిపి జిల్లా నాయకులు బేపారి మహమ్మద్‌ఖాన్ స్వయంగా రక్తదానం చేశారు. శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్తులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష, వైస్ చైర్మన్ ఫయాజూర్ రెహమాన్, కౌన్సిలర్లు ఆసీఫ్ అలీఖాన్, అల్తాఫ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, పల్లా రమేష్, జయన్న నాయక్, వైఎస్ఆర్ సిపి నాయకులు హబీబుల్లా ఖాన్, అన్నా సలీం, చెన్నూరి అన్వర్ బాష, గౌస్ ఖాన్, సుగవాసి శ్యాంకుమార్, సూరం వెంకటసుబ్బారెడ్డి, జాకీర్ హుస్సేన్, జాఫర్ అలీఖాన్, రియాజ్, సంఘ సేవకులు డాక్టర్ మైనుద్దీన్, కొత్తపల్లె ఇంతియాజ్, శ్రీ సాయి ఇంజినీరింగ్ కాలేజ్ డైరెక్టరు సుధాకర్ రెడ్డి, యువ నాయకులు బేపారీ జబీవుల్లా ఖాన్, బేపారీ అసద్ ఖాన్, గుమ్మా అమర్నాథ్ రెడ్డి, జావీద్, తదితరులు పాల్గొన్నారు. **రామాపురం :** జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి స్వగ్రామమైన ఎర్రంరెడ్డి గారిపల్లెలో గడికోట మోహన్ రెడ్డి చేత కేకును కట్ చేయించారు. నీలకంతరావుపేట గ్రామంలో సర్పంచ్ అయూబ్ అలీ ఖాన్ మాజీ సర్పంచ్ అన్నమయ్య జిల్లా రాయచోటి వైయస్సార్సీపి ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్, కుమ్మరపల్లి గ్రామ సర్పంచ్ ముక్కోటి భారతి పాల్గొన్నారు. మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, రామాపురంలోని మూడు రోడ్ల కూడలిలోని వైయస్సార్ విగ్రహం వద్ద రాజశేఖర్ రెడ్డి పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, జడ్‌పిటిసి రమణ, స్థానిక సర్పంచ్ నాగభూషణ్ రెడ్డి, యువ నేత చందు, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ వెంకటసుబ్బారెడ్డి, సత్య, ఈశ్వర్‌రెడ్డి, పెద్దరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, ఓబులేసు, మురళీధర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి ఖధీప్ జాఫర్ జాకీర్ వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి మాజీ ఎంపిటిసి రమణ కోటిరెడ్డి రెడ్డి బాబు రెడ్డి రవీంద్రారెడ్డి రెడ్డయ్య రామ్మోహన్ రెడ్డి జాకీర్ సహదేవరెడ్డి ఖతీఫ్ రషీద్ అయూబ్ ఇంతియాజ్ శీను అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. **ప్రేమాలయంలో** మండలంలోని బండపల్లి ప్రేమాలయం అనాథాశ్రమంలో బుధవారం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో రాయచోటి మాజీ మండల ఎంపిపి వైసీపీ నాయకులు పోలు సుబ్బారెడ్డి, బిసి నాయకులు పల్లపు రమేష్, మండల అధ్యక్షులు పల్లపు రాజమ్మ, మరియు కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహ రెడ్డి, ఘనంగా నిర్వహించారు. తరువాత అన్నదానం చేశారు. **వీరబల్లి:** సిఎం పుట్టిన రోజు సందర్భంగా బుధవారం సేవా క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, సానిపాయి పంచాయతీ లగిశెట్టివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి రాజేంద్రనాథ్ రెడ్డి, వీరనాగిరెడ్డి, సర్పంచ్ నేతి ఆంజనేయులు, మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో గాలివీటి వీరనాగిరెడ్డి, ఎంఇఒ గిరివరదయ్య, రేంజర్ పీరయ్య, మాజీ ఎంపిటిసి చమర్తి సుబ్బరామరాజు, మాజీ ఎంపీపీ నాగభూషణం, శ్రీరాముల రెడ్డి, సుబ్బరామరాజు, ప్రధానోపాధ్యాయులు వేణుగో పాలరావు, కస్తూరిబాయ స్కూల్, లెగిసెట్టివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రాయచోటి : వైఎస్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



కలకడ : కేక్ కట్ చేస్తున్న ఎంపిపి శ్రీదేవి



నందలూరు: కేక్ కట్ చేస్తున్న ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి

జిల్లాలో పర్యాటకాభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ప్రాచీన, వారసత్వ సంపద ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష పిఎస్ పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పర్యాటక మండలి సభ్యులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకం పెంపొందించడానికి అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రాచీన వారసత్వ సంపద విశేషలను ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నారు. పర్యాటకం అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ఆయా ప్రాంతాలకు రహదారి సదుపాయాలను, వే సైడ్ అమినిటీస్‌ను పెంపొందించాలన్నారు. ఈ మేరకు జిల్లాలోని రైల్వేకోడూరు కుక్కల దొడ్డి వద్ద వే సైడ్ అమ్యూనిటీస్ ఏర్పాటు, ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లె సమీపంలో నూతనంగా ప్రతిపాదించిన జాతీయ రహదారి వద్ద కన్వెన్షన్ సెంటర్, వే సైడ్ అమెనీటిస్, పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గంలో ఉన్న ధోబి ఘాట్ వద్ద వే సైడ్ అమెనీటిస్, అదే మండలం ఎర్రగుంటపల్లి వద్ద అమ్యూజ్మెంట్ పార్కు, మదనపల్లెలో జాతీయ రహదారి పక్కన పర్యాటక హోటల్ ఏర్పాటుకు స్థల కేటాయింపుల నిమిత్తం తగిన ప్రతిపాదనలు రూపొందించాలని రెవెన్యూ, పర్యాటకశాఖ అధికారులకు సూచించారు. హార్స్‌లీహిల్స్‌లో మెరుగైన పర్యాటక వసతులను కల్పిస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఎంట్రన్స్ నుంచి హార్సిలీ హిల్స్‌పైకి ట్రెక్కింగ్, అడ్వెంచర్స్ స్పోర్ట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మల్లయ్య కొండను పర్యాటపరంగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలన్నారు. జిల్లాలోని ప్రముఖ ఆలయాల వద్ద పర్యాటకులకు సమాచార నిమిత్తం సమాచార కేంద్రాలను, జిల్లాలో ప్రజలు , అధికారులకు పర్యాటక విహార యాత్రలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా 'అన్నమయ్య దర్శిని యాత్ర' పేరుతో రాయచోటి నుంచి రెడ్డమ్మతల్లి ఆలయం, గుర్రంకొండ, తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హార్స్‌హిల్స్‌కు ఒక పర్యాటక యాత్రను, రాయచోటి నుంచి అత్తిరాల, తాళ్లపాక, నందలూరు, ఆడపూరు బౌద్ధ క్షేత్రం, ఒంటిమిట్టలకు మరొక యాత్ర దర్శిని పర్యాటకాన్ని ఏర్పాటు చేయాలని కృషి చేయాలన్నారు. తాళ్లపాక అన్నమయ్య క్షేత్రాన్ని అభివృద్ధి చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని చెప్పారు. మదనపల్లె, రాయచోటి, రాజంపేట, పీలేరు, రైల్వే కోడూరు పట్టణాలలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు, ట్రావెల్ ఏజెంట్ల వివరాలను ఆన్లైన్ ద్వారా టూరిజం ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ అధికారులను, పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రిలీజియస్, ఎకో, హెరిటేజ్, అడ్వెంచర్, కల్చరల్ రూరల్ టూరిజంలు అభివృద్ధి చెందే అవకాశాలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాదు, జిల్లా టూరిజం అధికారి ఎం నాగభూషణం, రాయచోటి రాజంపేట ఆర్‌డిఒలు రంగస్వామి, కోదండరామిరెడ్డి, ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ గిరిధర్ రెడ్డి, జిల్లా ఎండోమెంట్ అధికారి విశ్వనాధ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్‌ఎం జగదీష్, జిల్లా పర్యాటక మండలి సభ్యులు కొత్తిమీర ప్రసాదు, షేక్ షాకీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష



మాట్లాడుతున్న బత్యాల చెంగల్రాయుడు

ప్రాజెక్టు ఏర్పాటు పెద్ద కుట్ర : 'బత్యాల'

ప్రజాశక్తి -వీరబల్లి

మండలంలోని వంగిమళ్ళ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న హైడ్రోప్ పవర్ ప్రాజెక్టు పెద్ద కుట్ర అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆరోపించారు. బుధవారం మండలంలోని డి. రాచపల్లి గ్రామంపెద్ద హరిజనవాడలో చెన్నూరు శంకరయ్య పెద్దకర్మకు ఆయన విచ్చేశారు. అనంతరం ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ ప్రజలతో మాట్లాడారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వల్ల రైతులకు నష్టం తప్ప ఒరిగేదేమీ లేదన్నారు. ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి వారి అభిప్రాయం మేరకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్నారు. పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏటిలో ఉన్న నీటిని రిజర్వాయర్ పంపి, అనంతరం ఏటిలో ఎక్కడ నీరు నిలబడదు అన్నారు. దాంతో నదిలో ఫిల్టర్లు వేసుకునే జీవించే రైతులు ఇబ్బందులు పడతారన్నారు. రైతుల భూములు కున్న రేటు మూడింతలు ఇచ్చేందుకు చట్టం కూడా ఏర్పాటైందని చెప్పారు. దీంతో నది పరివాహక ప్రాంతాల భూములు బీళ్లుగా మారే ప్రమాదముందని ఉందన్నారు. ప్రాజెక్టు పేరుతో ఇసుక తరలించడానికి అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే రైతులు ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటరమణ, వెంకటరామరాజు, సురేష్, హరిబాబు, పవన్ పాల్గొన్నారు.

పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

పేయ దూడల ఉత్పత్తి పథకాన్ని పాడే రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి వెంకట ముని నాయుడు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాడి రైతుల ఉపాధి అవకాశాలను పెంపొందించెందుకు పేయ దూడలు మాత్రమే పుట్టే ఎదసూదులను ఆవులకు అందిస్తున్నామన్నారు. మండలంలోని ప్రాంతీయ పశు వైద్యశాల కలికిరి, పల్లవోలు, పాలెం, మహల్, మేడుకుర్తి పల్లవోలు గుట్టపాలెం పశువైద్యశాలలో మున్నోలపల్లి రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అవసరమైన పాడి రైతులు ఈ సూదులను ఆవులకు అందించి పేయ దూడలు పుట్టే విధంగా చూసుకోవాలని తెలిపారు.



కలకడ : వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ వసీం

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి- కలకడ

చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ జిల్లా ఎక్స్టర్నల్ అధికారి డాక్టర్ వసీం అక్రమ్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని నడిమిచర్ల పంచాయతీ నడిమిచర్ల సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తి పెంచబడాలంటే ప్రతి ఒక్క పిల్లవానికి టీకాలు వేయించాలని సిబ్బందిని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటి వల్ల ఉన్న లాభాలు టీకాలు వేసుకోకపోతే ఉన్న నష్టాలను గురించి వివరించాలని సిబ్బందిని ఆదేశించారు.వ్యాధి నిరోధక టీకాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మూఢనమ్మకాలు ఉన్నాయని వాటిని తొలగించి టీకాలు వేసుకుంటే పిల్లలు భవిష్యత్తులో ఎలా ఉంటారనే అంశాలను వివరించి టీకాలు వేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కలకడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మల్లికార్జున, ఎంపీహెచ్‌ఈవో వెంకటేశు, హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, ఎంఎల్‌హెచ్ పి.కుసుమ, నడిమిచర్ల, కోన సచివాలయాల ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** పుట్టిన బిడ్డ నుంచి మూడేళ్లలోపు పిల్లలందరికీ క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మిదేవి అన్నారు. పట్టణంలోని నాలుగు సచివాలయాలను తనిఖీ చేసి, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నయుమ్, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు చేపల చెరువులకు వేలం పాట

ప్రజాశక్తి-ములకలచెరువు

మండలంలోని వేపూరికోట పంచాయతీ పరిధిలోని వేపూరిచెరువు, మంగరాజుచెరువు, చెన్నయ్య చెరువులను శుక్రవారం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సుకన్య, సర్పంచి సునితలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెరువులలో చేపలు పెంపకం, అమ్ముటకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనే వారు ముందుగా డిపాజిట్ రుసుం చెల్లించి వేలం పాటల్లో పాల్గొనవచ్చునని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు అందరి బాధ్యత

ప్రజాశక్తి-పీలేరు

విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరం పాటుపడదామని పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం పీలేరులోని కోటపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరపై ఉందని అన్నారు. చెట్లు పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకుంటూ, కాలుష్య నివారణతో పాటు వర్షాలు పడేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి విద్యార్థీ విద్యతో పాటు పర్యావరణాన్నీ ఇష్టంగా ఆరాధించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటాచలపతి, కంభం నరసింహారెడ్డి, నరేష్ కుమార్, భాస్కర్ రెడ్డి చంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు శివశంకర్, సుదర్శన్, ఉజ్వల కుమారి, అటవీ శాఖ సిబ్బంది వేణు, మునస్వామి నాయక్ వెంకటేశ్వర్లు, రెడ్డి ఆసిఫాబి, చంద్రకళ పాల్గొన్నారు.



కోటపల్లె ఉన్నత పాఠశాలలో మొక్కను నాటుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్‌రెడ్డి



దీర్ఘకాలిక ప్రయోజనాలతో సుస్థిర అభివృద్ధి : విసి

కడప అర్బన్: భవిష్యత్ తరాలకు దీర్ఘకాలం వనరుల లభించేలా సమాజాన్ని వ్యవస్థీకరించే కృషి నిరంతరం జరగాలని యోగివేమన విశ్వవిద్యాలయం వి సి ఆచార్య మనగల సూర్య కళావతి అన్నారు. బుధవారం యోగి వేమన విశ్వవిద్యాలయం ఎంబీఏ శాఖ ఆధ్వర్యంలో 'సస్టైనబుల్ డెవలప్మెంట్ ఇన్నోవేటివ్ మేనేజ్మెంట్ ప్రాక్టీస్ అండ్ స్ట్రాటజీస్"అంశంపై రెండు రోజుల సెమినార్ ప్రారంభ సమావేశానికి కు ఉపకులపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సుస్థిర అభివృద్ధి కోసం, సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని కొనసాగించడంతోపాటు పర్యావరణం, సహజ వనరులను పరిరక్షించడం జరగాలన్నారు. కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ డాక్టర్ ఎస్వి సుబ్బారెడ్డి, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య కె. గంగయ్య , సిడిసి డిన్ ఆచార్య సుబ్బరాయుడు, ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, డాక్టర్ వసు గోవర్ధన్ రెడ్డి డాక్టర్ కెఎస్ వి కృష్ణారావు, డాక్టర్ సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

బంకమట్టి కోసం బరితెగింపు!

- మూడ్రోజుల్లో రెండు చెరువులకు గండి
- వృథాగా పోతున్న నాగూరు, అలవలపాడు చెరువుల నీరు
- వేంపల్లి మండలంలో అధికార పార్టీ నిర్వాకంపై విమర్శలు



జిల్లాలో మట్టిమాఫియా రెచ్చిపోతోంది. వ్యవసాయ పొలాలకు మట్టి తరలింపు పేరుతో ఇష్టారాజ్యంగా భూముల గట్లకు తరలించడం మొదలుకుని రియల్ఎస్టేట్ పనులకు, ఇసుక బట్టీల మార్కెట్ నుంచి తాజాగా రిజర్వాయర్ల నిర్మాణ పనులకు బంకమట్టి అవసరం వరకు నిరాఘాటకంగా సాగిపోతోంది. వేంపల్లి మండల పరిధిలోని రెండు చెరువులను అధికార పార్టీ ముసుగులో చెరబట్టిన వైనం విస్మయాన్ని కలిగిస్తోంది. ఫలితంగా సదరు చెరువుల నీటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామీణ ప్రజానీకం గొంతు తడుపుకునేందుకు అవసరమైన 80 ఎంసిఎఫ్టి జలరాశిని గండ్ల పాలు చేయడం పట్ల విమర్శల వర్షం కురుస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ఇటీవలి వరకు కమలాపురం నియోజకవర్గం మట్టి మాఫియాకు అడ్డాగా మారిన సంగతి అందరికీ తెలిసిందే. కమలాపురం అసెంబ్లీ పరిధిలోని రెండు చెరువులకు సంబంధించిన మట్టిని పొలాల పేరుతో యథేచ్ఛగా తరలి పోతోంది. తాజాగా మట్టిమాఫియా జాడ్యం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గానికి పాకింది. వేంపల్లి మండల పరిధిలోని 60 ఎంసిఎఫ్టి నిల్వ సామర్థ్యం కలిగిన నాగూరు చెరువు, 20 ఎంసి ఎఫ్టి నిల్వ సామర్థ్యం కలిగిన అలవలపాడు చెరువులకు మూడ్రోజుల వ్యవధిలో జెసిబిల సహాయంతో గుర్తుతెలియని వ్యక్తులు గండ్లు కొట్టడంపై విమర్శల వర్షం కురుస్తోంది. ఇటీవల పైన పేర్కొన్న చెరువులకు ఎగువ ప్రాంతంలోని గిడ్డంగివారిపల్లి దగ్గర 1.5 టిఎంసిల నిల్వ సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టారు. నూతన రిజర్వాయర్ నిర్మాణ పనులకు బంకమట్టి అవసరం కావడం వల్లే అధికార పార్టీ ముసుగులోనే గండ్లు కొట్టారనే విమర్శలు ప్రతిపక్షాల నుంచి వెల్లువెత్తుతుండడం గమనార్హం. పూర్తిస్థాయి నీటితో జలకళను సంతరించుకున్న చెరువులకు కేవలం మూడు రోజుల వ్యవధిలో వరుసగా జెసిబిల సహాయంతో గండ్లు కొట్టడం విస్మయాన్ని కలిగిస్తోంది. గండ్ల కారణంగా నాగూరు, అలవలపాడు చెరువులకు దిగువ భాగంలోని ఐదు గ్రామాల ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వేసవిలో భూగర్భజలాల ఆధారంగా తమ పొలా లకు సాగు, తాగునీటి సమస్య తీర్చుకునే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జిల్లా అధికార యంత్రాంగం ఎవరు అధికారంలో ఉంటే వారికి అనుకూలముగా వ్యవ హరిస్తుండడం భవిష్యత్ తరాలకు తీరని నష్టాన్ని చేకూర్చుతున్నారనే వాస్తవాన్ని గమనించాల్సి ఉంది. ఇప్పటికైనా ఇటువంటి దుశ్చర్యలకు, ఆగడాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు.

గండ్లు కొట్టిన మాట వాస్తవమే!

జిల్లాలోని వేంపల్లి మండలంలోని నాగూరు, అలవలపాడు చెరువులకు వరుసగా గండ్లు కొట్టిన మాట వాస్తవమే. ఎవరు కొట్టారో తేల్చాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశాం.

- బాలచంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కడప.

ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఖరారు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్ / కడప అర్బన్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాలో మూడు రోజుల పర్యటన ఖరారైనట్లు సిఎం ముఖ్య కార్యదర్శి కె. నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈనెల 23న ఉదయం గన్నవరం నుంచి 11:30 గంటలకు కడప విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అనంతరం 11:50 గంటలకు కడప అమీన్ పీరా దర్గాను సందర్శించి, అనంతరం 12:30 గంటలకు రాజోలు వీరారెడ్డి నివాసానికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం వివాహ వేడుకల్లో పాలొంటారన్నారు. కమలాపురం హెలికాప్టర్ ద్వారా వెళ్తారని సాయంత్ర 4.50 గంటలకు వేంపల్లెలోని ఇడుపులపాయ ఎస్టేట్‌కు చేరుకుని రాత్రి బస చేస్తారని తెలిపారు. 24వ తేదీ ఉదయం 8 గంటలకు ఇడుపులపాయ లోని వైఎస్ఆర్ ఘాటుకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొంటారని అనంతరం మధ్యాహ్నం 12:5 వరకు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కూటమిలో పాల్గొంటారని చెప్పారు. ఇడుపులపాయ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి పులివెందులలోని భాకరాపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. అదే రోజు రాత్రి ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రానికి చేరుకొని ఆ రాతికి అక్కడే బస చేస్తారన్నారు. ఉదయం 8. 30 నిమిషాలకు వైఎస్ఆర్ ఘాటకు చేరుకొని రాజ శేఖర్ రెడ్డి ఘాటు వద్ద తండ్రికి నివాళులర్పించి, అనంతరం హెలికాప్టర్లో బయలుదేరి పులివెందుల చేరుకుంటారని, స్థానిక సిఎస్ఐచర్చిలో క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొంటారని తెలిపారు. అనంతరం 10.30 గంటలకు పులివెందుల నుంచి హెలికాప్టర్లో కడప విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో గన్నవరానికి వెళ్తారని చెప్పారు.

సిఎం పర్యటనకు మూడంచెల భద్రత : ఎస్పి

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఈనెల 23 నుంచి నుంచి 25 వరకు జిల్లాలో పర్యటించనున్నారని, పర్యటనకు మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని ఎస్పి అన్బురాజన్ పేర్కొన్నారు. బుధవారం ఏర్పాట్లను కలెక్టర్ విజయరామరాజు, ఎస్పి అన్బురాజన్, సంబంధిత అధికారులు పరిశీలించారు.



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్, ఎస్పి

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎం ప్రారంభించబోయే అభివృద్ధి పనులను పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకో వాలని పోలీస్ సిబ్బందికి ఎస్పి సూచించారు. కార్యక్రమంలో పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డిఒ వెంకటేశ్వర్లు, పులివెందుల డిఎస్పి శ్రీనివాసులు, తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. **పెద్ద దర్గాలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నగర పర్యటన నేపథ్యంలో సుప్రసిద్ధ పెద్ద దర్గా వద్ద కలెక్టర్ వి. విజయరామరా తో కలిసి చేపట్టాల్సిన ముందస్తు భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు ఎస్పి అన్బురాజన్ పలు సూచనలు చేశారు. భద్రతా చర్యలపై పోలీసు అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. భద్రతను కట్టుదిట్టం చేయాలని, అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట కడప డిస్పి బి. వెంకట శివారెడ్డి, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

'సిఎం గారూ..నిరుద్యోగులను కలిసే అవకాశం ఇవ్వండి'

ప్రజాశక్తి- కడప అర్బన్



అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలియజేస్తున్న యువజన సంఘాల నాయకులు

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో ఎస్ఐ, కానిస్టేబుల్ నోటిఫికేషన్‌పై స్పందించి నిరుద్యోగులకు కలిసే అవకాశం ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరం లోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ ఎదుట డివై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడి యం చిన్ని అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగా సురేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఎఐఎస్ఎ రాష్ట్ర నాయకులు భారత్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అని ముఖ్యమంత్రి జగన్ అడిగితే నిరుద్యోగులు ఓటేసి గెలిపించారని పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ లేకపోవడంతో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ప్రస్తుతం విడుదల చేసిన ప్రకటనలో వయోపరిమితి ఐదు సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. భారీగా సిలబస్ వల్ల పరీక్ష గడువు మూడు నెలలు పెంచాలని కోరారు. కనీసం ముఖ్యమంత్రి జన్మదిన రోజు అయినా నిరుద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించి వారీ ఉద్యోగాల్లో ఛాన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనలో ఆయనను కలిసి వినతిపత్రం ఇచ్చే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నిరుద్యోగులకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని అన్నారు. అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం ఖాళీలన్నింటినీ కలిపి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల తర్వాత కేవలం 6,100 కానిస్టేబుల్ 413 ఎస్సై పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాట తప్పను మడమ తిప్పనన్న ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాదీ 6,700 ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు అంటే 20,100 కి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. పీజీలు, పిహెచ్‌డిలు, డిగ్రీలు చదువుకుని ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకున్న అభ్యర్థులు కేవలం కానిస్టేబుల్‌కు 24 ఏళ్లు, ఎస్ఐకి 27 ఏళ్ల వయోపరిమితి విధించడం వల్ల 2.5 లక్షలమంది ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు అనర్హులుగా మారారని తెలిపారు. వారందరినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయిన ఐదు సంవత్సరాల వయోపరిమితి పరీక్ష గడువు పెంచి అందరికీ అవకాశం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో నిరుద్యోగులు అందర్నీ కలుపుకొని రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు దస్తగిరి, డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు షాకీర్, ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు శివ, కార్యదర్శి సుబ్బారాయుడు, డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు విజయ్, ఇన్సాఫ్ నగర అధ్యక్షులు మైనుద్దిన్ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు చేయూత

ప్రజాశక్తి - కడప



వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న డిప్యూటీ సిఎం

విభిన్న ప్రతి భావంతులు నిరుత్సాహ పడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయూ తనిస్తోందని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతులకు, వయో వృద్ధుల సహాయ సంక్షేమ శాఖ, సర్వ శిక్ష అభియాన్ ఆద్వర్యంలో 350 మందికి విభిన్న ప్రతిభావంతులకు రూ1.63 కోట్లతో పలు రకాల పరికరాలు అందజేశారు. ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి లు హాజరయ్యారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల స్కూటర్, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు, వీల్‌చైర్స్, రోలెటర్స్, సీ.పీ ఛైర్స్, తదితర పరికరాలను పంపిణీ చేశామని చెప్పారు. వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు అందించడంతో పాటు ఈ సారి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 73 మందికి మోటోరైజడ్ స్కూటర్లను అందించడం హర్షించదగ్గ అంశం అన్నారు కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ నడవలేని వారిని,అంధులకు వినికిడి లోపం ఉన్న అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం చేయుతనిస్తూ త్రిచక్ర మోటర్ బైక్‌లు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు అందజేయడం నిజంగా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయిప్రవీణ్‌చంద్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, డిఆర్వో గంగాధర్ గౌడ్,విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, ఎమ్మెల్సీ అభ్యర్థి రామ చంద్రారెడ్డి సర్వశిక్ష అభియాన్ ఏపిసి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్‌ను సన్మానించిన అక్బర్‌ఖాన్

ప్రజాశక్తి - కడప అర్బన్



రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న అక్బర్‌ఖాన్

యోగివేమన విశ్వ విద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య వెంకటసుబ్బయ్యను అల్ హబీబా మహిళా డిగ్రీ కళాశాల చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్ ఖాన్ ఘనంగా సన్మానించారు. బుధవారం రిజిస్ట్రార్ ఛాంబర్‌లో ఆచార్యను కలిసి దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అల్ హబీబా డిగ్రీ కళాశాల సంస్కృత అధ్యాపకులు, ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ మాడుగుల శివశ్రీ శర్మ వేద మంత్రాలతో శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ఆచార్య వెంకటసుబ్బయ్య బహుముఖ ప్రజ్ఞాశాలి అని, రిజిస్ట్రార్ గా వైవీయూ సర్వతోముఖాభివృద్ధి దిశలో పయనింప చేయడానికి అహర్నిశలు కృషి చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

ముగిసిన వైవీయూ అథ్లెటిక్ మీట్

ప్రజాశక్తి - కడప

ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో నిర్వహించిన రెండు రోజుల అథ్లెటిక్ మీట్ బుధవారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిడిసి సభ్యులు చిన్నపరెడ్డి, వెంకటరామిరెడ్డి, మేడా జనార్ధన్, డాక్టర్ నూరి పర్వీన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలను సత్కరించారు. డాక్టర్ కె రామసుబ్బారెడ్డి, కార్యదర్శి స్పోర్ట్స్ బోర్డ్, వైవీయూ ఈ సందర్భంగా మాట్లాడుతూ మనకంటే వెనుక ఒలంపిక్స్‌లో ప్రవేశించిన అనేక దేశాలు పతకాలు సాధించడంలో ఎంతో ముందంజలో ఉన్నాయని తెలిపారు. టి. హజరతయ్య, అథ్లెటిక్ మీట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎంతో శ్రమకోర్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వక్తలు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎఐ ఎం.రమణ రావు, ఎన్ శివ పార్వతి, సాయి పరమేశ్వర్ రెడ్డి, పోలీరెడ్డి, వ్యాయామ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలతో నిర్వాహకులు

అవినీతిపరుడు సిఎం జగన్

- మాజీ మంత్రి డి.ఎల్.రవీంద్రారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్



మాట్లాడుతున్న డిఎల్ రవీంద్రారెడ్డి

మాజీ ముఖ్యమంత్రి కీ.శే. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కుమారుడు, సిఎ జగన్మోహన్‌రెడ్డి ఇంత అవినీతిపరుడు అని అనుకోలేదని, పాలన మొదటి రోజు నుంచి అవినీతి మొదలుపెట్టారని మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి విమర్శి ంచారు. బుధవారం డాక్టర్ వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వైసిపిలోనే ఉన్నానని, ఎవరూ తీసేయలేదని వ్యాఖ్యా నించారు. ఆ పార్టీలో ఇనాళ్లు ఉన్నాననేంటే తనకే అసహ్యంగా ఉందన్నారు. ఈ సారి వైసిపికి సింగిల్ డిజిట్ వస్తే గొప్పే అని జోష్యం చెప్పారు. గుర్తింపు పొందిన పార్టీ తరపున పోటీ చేద్దామనుకుంటున్నానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని చంద్రబాబు తప్ప మరో నేత కాపాడలేరని తెలిపారు. పవన్ కల్యాణ్ నిజాయతీని ప్రశ్నించలేమన్నారు. రాష్ట్రం కోసం వారిద్దరూ కలిసి పోటీ చేస్తారని ఆశిస్తున్నానని చెప్పారు. జనవరి 3 నుంచి వివేకా కేసులో మలుపులు తిరగనున్నాయని పేర్కొన్నారు. వివేకా కేసులో ఎర్ర గంగిరెడ్డే కీలక వ్యక్తి అని సిబిఐ గుర్తించిందని తెలిపారు. జనవరి 3న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ పిటిషన్ పై వాదనలు ఉన్నాయని చెప్పారు. సుప్రీం తీర్పు తర్వాత వివేకా కేసులో జిల్లాలో కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయని పేర్కొన్నారు. చాలా మంది మెడకు ఉచ్చు బిగిసే అవకాశం ఉందని తెలిపారు. వివేకా కేసులో ఒంటరిగా పోరాడుతున్న సునీత ధైర్యాన్ని మెచ్చుకోవచ్చున్నారు.

బ్రిడ్జిల నిర్మాణం చేపటాలి

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న నీలిశ్రీనివాసరావు

ముఖ్యమంత్రి గారు... బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు కోరారు. బుధవారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమలాపురం బ్రిడ్జి పడిపోయి చాలా రోజులు అవుతోందని, కేవలం అప్రోచ్ రోడ్డు నిర్మించి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. బ్రిడ్జిని త్వరగా ఏర్పాటు చేయకపోతే ప్రజలు అవస్థలు పడుతారని చెప్పారు. జమ్మలమడుగు – ముద్దనూరు బ్రిడ్జి కూడా పడిపోయిందని, అప్రోచ్ రోడ్డు వేసినా ఫలితం లేదని వాపోయారు. కడప – బెంగుళూరు రైలు మార్గాన్ని మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి సత్వరం పూర్తి చేయాలన్నారు. ఈ విషయమై ఇటీవల రైల్వేజిఎం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కడప ఉక్కు ఫ్యాక్టరీకి నిధులు కేటాయించాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ పనులు వెంటనే మొదలు పెట్టాలన్నారు. కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ ఉత్పత్తులు వెంటనే ప్రారంభించి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సమావేశంలో పిసిసి డెలిగేట్ తిరుమలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

పోరుమామిళ్ల : ఫుడ్ కమిషన్ పేరు చెప్పి అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ అవరణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఒక గుర్తు తెలియని వ్యక్తి హోటల్ యజమాన్యాలను ఫుడ్ కమిషన్ పేరు చెప్పుకొని డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. యజమానులు ద్వారా తమ దృష్టికి రాగా వారి వివరాలు సేకరించి కడప ఎస్పి సమాచారం ఇచ్చి పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు వెంటనే స్పందించి ఫుడ్ కమిషన్ పేరుతో అక్రమ వసూలు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని ఇప్పటికే 26 జిల్లాలు పర్యటించి అంగన్వాడీ సెంటర్లు, హాస్టల్స్, ఆహార గోడౌన్‌లు సందర్శించామని చెప్పారు. అవినీతిని ప్రోత్సహించే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

ప్రాజెక్టు ఏర్పాటు పెద్ద కుట్ర : బత్యాల

వీరబల్లి : మండలంలోని వంగిమళ్ళ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న హైడ్రోప్ పవర్ ప్రాజెక్టు పెద్ద కుట్ర అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఆరోపించారు. బుధవారం మండలంలోని డి. రాచపల్లి గ్రామంపెద్ద హరిజనవాడలో చెన్నూరు శంకరయ్య పెద్దకర్మకు ఆయన విచ్చేశారు. అనంతరం ప్రాజెక్టు ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ ప్రజలతో మాట్లాడారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వల్ల రైతులకు నష్టం తప్ప ఒరిగేదేమీ లేదన్నారు. ముందుగా రైతులకు నోటీసులు ఇచ్చి వారి అభిప్రాయం మేరకు ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటరమణ, వెంకటరామరాజు, సురేష్, హరిబాబు, పవన్, రమణ పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్



వినతి పత్రం అందజేస్తున్న పటాన్ షరీఫ్‌ఖాన్

వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించాలని జిఎస్‌టి కౌన్సిల్ చైర్మన్ వివేక జోహిరికి ఏపీటీపీసీఏ రాష్ట్ర అధ్యక్షులు పటాన్ షరీఫ్ ఖాన్ వినతిపత్రం అంద జేశారు. ఢిల్లీలో చైర్మన్‌ను కలసి వ్యాపారుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ జిఎస్‌టి చట్టం వచ్చిన తర్వాత వ్యాపారులు, టాక్స్ ప్రాక్టీసనర్స్ ఫైల్స్ రిటర్న్స్ చేయడంలో ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. జిఎస్‌టి రిటర్న్స్‌లో వస్తున్న ఇబ్బందుల గురించి చర్చించామని తెలిపారు. 2017, 2018, 2019, 2020-21 సంవత్సరాలకు 9ఎ,9సి యాన్యువల్ రిటర్న్స్‌కు సంబంధించి చాలా మంది వ్యాపారులు అవగాహన లోపం వల్ల యానిమల్ రిటర్న్స్ ఫైల్ చెయ్యలేకపోయారని పేర్కొన్నారు. ఇప్పుడు ఫైల్ చేస్తుంటే టాక్స్ కంటే పెనాల్టీనే లక్షలలో వస్తుందని చెప్పారు. ఇంత పెద్ద మొత్తంలో చెల్లించాలంటే ప్రస్తుత పరిస్థితిలో చిన్న చిన్న వ్యాపారస్తులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అపరాధ సొమ్ము లేకుండా ఫైల్ చేయడానికి అనుగుణంగా సరుక్యులర్ జారీ చెయ్యాలని కోరారు. s కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుడమూరు శ్రీనివాసరావు ,సంయుక్త కార్యదర్శి కోటీశ్వరరావు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో కెఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కడప అర్బన్

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో బిటెక్ సివిల్ ఇంజినీరింగ్ చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. 14 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి తెలిపారు. ఈ ఎంపికలను అమెరికా స్ట్రక్చరల్ సిస్టమ్ డిజైన్ ఇంజినీరింగ్ , బెంగళూర్ ఎమ్‌డి కె.శీనివాసరావు ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. వచ్చే ఏడాది జూన్‌లో కంపెనీలో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ భావితరాల వారికి స్ఫూర్తి నింపేలా ఆదర్శంగా కట్టడాలను నిర్మించాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందలు తెలియజేసారు. కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ కె. శ్రీనివాస రావు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అమరనాథ్ రెడ్డి, ప్లెస్మెంట్ ఆఫీసర్ సిద్ధక్, డిపార్ట్మెంట్ సమన్వయ కర్తలు కె. హేమంత్ కుమార్ రెడ్డి, జీ. చెన్న కేశవ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

ఉర్దూ భాషాభివృద్ధికి చర్యలు శూన్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

వైసిపి ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి ఒరిగిందేమి లేదని, పైగా రాష్ట్రంలో రెండో భాషగా ఉర్దూను ప్రకటించారే తప్ప భాషా సంస్కృతికి కృషి ఏమాత్రమూ జరగలేదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ విమర్శించారు. బుధవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నదిమ్ నియామకమై రెండేళ్లు పూర్తయి మరో మూడు నెలల్లో పదవి కాలం ముగుస్తున్నా అకాడమీ ఉర్దూ భాషా సంస్కృతికి చేసిందేమీ లేదని తెలిపారు. కనీసం సేవలు అందిస్తున్న భాషా వేత్తలను గుర్తించకపోవడం శోచనీయమని వాపోయారు. ఉర్దూ భాష సంస్కృతి వార్షికోత్సవాలకు నిధులు మంజూరు చేయించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. యువ భాష సాహితీవేత్తలకు రాణింపుకు ప్రోత్సాహకాలు అందించలేదని పేర్కొన్నారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు, సిబ్బందికి వేతనాలు, కార్యాలయానికి బాడుగులు చెల్లించలేని దుస్థితికి ప్రభుత్వం చేరుకుందన్నారు. నదిమ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పదవికి అలంకారప్రాయంగా మిగిలిపోయారనేది చెప్పక తప్పదన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి నజీర్, జిల్లా ఉపాధ్యక్షులు అమీర్ బాషా, జిల్లా యువత ఉపాధ్యక్షులు సయ్యద్ రహిమాన్, బిసి ఉపాధ్యక్షులు దస్తగిరి పాల్గొన్నారు.

తుగ్లక్ పాలనతో ప్రజలు విసిగి పోయారు

ప్రజాశక్తి -కడప అర్బన్

రాష్ట్రంలోని తుగ్లక్ పాలనలో ప్రజలు విసిగి పోయారని టిడిపి నాయకులు వి.ఎస్. అమీర్‌బాబు, బి. హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 28వ డివిజన్ మాచుపల్లి బస్టాండు, గాజుల వీధిలో తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్‌ఛార్జి గాజులపల్లె రాఘవేంద్రా, షేక్. అల్లాభకాష్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుపై వ్యాపారులు ,ప్రజలు నానా తిప్పలు పడుతున్నారని, వారందరికి అండగా తెలుగు దేశం పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, రైతునాయకుడు లక్ష్మి రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, రాష్ట్ర నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, వార్డు ఇన్‌ఛార్జులు జనార్దన్ రెడ్డి, వరదా కిరణ్, ఖాజాపీర్, మహిళ నాయకురాలు వరదా పార్వతి, టి డి పి పార్లమెంట్ పార్లమెంట్ కార్య దర్శి సుధాకర్ యాదవ్ ఖాసీం కరీముల్లా, అమీర్, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయించరాదు

పోరుమామిళ్ల : మండలంలో పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి వరహరి కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పత్తి వేస్తున్న ప్రతి రైతూ బిటి విత్తనాలు కొనే సమయంలో కచ్చితంగా రసీదు తీసుకోవాలన్నారు. ఎంఆర్‌పి రేట్లకే విక్రయించాలని డీలర్లకు తెలియజేశామన్నారు. ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువగా పత్తి విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బీటీ పత్తి ప్యాకెట్ రూ.810 కాబట్టి దానికి మించి ఒక్క రూపాయి చెల్లించే అవసరం లేదన్నారు.

రైతులను ఆదుకోవాలని టిడిపి వినతి

ప్రజాశక్తి - ఖాజీపేట

మాండూస్ తుపాను ప్రభావం వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, పార్టీలకతీతంగా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మండల టిడిపి అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మండల టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందల నాగ శివారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతులు, టిడిపి నాయకులు పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం అధికారులకు వినతి పత్రం అందజేశారు. మండల వ్యవసాయ అధికారి నాగార్జున, రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాల్సి వస్తుందని టిడిపి నాయకులు విలేకరులతో పేర్కొన్నారు. అనంతరం వారు రెవెన్యూ అధికారులను కలిసి తవ్వారుపల్లె గ్రామంలో రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయడం లేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రేషన్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కమలాపురం గౌస్ మొహిద్దీన్, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ [illegible] శ్రీరాములు యాదవ్, అంకాలు యాదవ్, తుట్టె రాము యాదవ్, వెంకయ్య, దాసరి గంగయ్య, పిచ్చి నాయుడు, నాగేశ్వర్‌రెడ్డి, బండి చిన్న రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.


వినతిపత్రమిస్తున్న టిడిపి నాయకులు, రైతులు

గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి - ముద్దనూరు

గొడవలకు పాల్పడి అల్లర్లు సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సిఐ మోహన్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని ప్యాక్షన్ గ్రామమైన కోడిగాండ్లపల్లెలో బుధవారం ఎస్ఐ అన్సురాజన్ ఆదేశాల మేరకు సిఐ ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో నాకాబంది నిర్వహించారు. గ్రామంలోని గడ్డివాములు, ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్యాక్షన్ వీడి ప్రశాంతంగా ఉండాలన్నారు. ప్యాక్షన్ వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.


కోడిగాండ్లపల్లెలో తిరుగుతున్న పోలీసులు

దాడులు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

ప్రజాశక్తి - ఖాజీపేట

వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, హింసాత్మక చర్యలకు పాల్పడుతూ హత్యా రాజకీయాలు చేస్తున్నారని టిడిపి జిల్లా సంయుక్త కార్యదర్శి కమలాపురం గౌస్ మొహిద్దీన్ పేర్కొన్నారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ ఆటలు ఇక సాగవు.. సాగనివ్వమని తెలిపారు. వైసిపి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తే కేసులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ నియంతల వ్యవహరిస్తోందన్నారు. మైనారిటీల మీద దాడులు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. నరసరావుపేటలో మసీదు ఆస్తుల సంరక్షణ కోసం పోరాడుతున్న టిడిపి ముస్లిం నేత షేక్ ఇబ్రహీం హత్య అత్యంత కిరాతక చర్యగా పేర్కొన్నారు. హత్య చేసిన వారిని, అసలు సూత్రధారులైన వైసిపి నేతల్ని తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఇబ్రహీం కుటుంబానికి, దాడిలో గాయపడిన అలీకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. వైసిపి ప్యాక్షన్ రాజకీయాలకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. వైసిపి సాగిస్తున్న అరాచకాలను సహించేది లేదని, హత్యా రాజకీయాలు చేస్తున్న ఆ పార్టీకి ప్రజలు పుట్టగతులు లేకుండా చేస్తారని టిడిపి మైనారిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కమలాపురం ఫరూక్ అహ్మద్ పేర్కొన్నారు. సర్ఫరాజ్‌ఖాన్ పేటలోని తన నివాసంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మసీదు ఆస్తుల సంరక్షణ కోసం పోరాడుతున్న టిడిపి నేత షేక్ ఇబ్రహీంను హత్య చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మునీర్ అహ్మద్, ఖాజా మొహిద్దీన్, మాబు సాహెబ్, సిద్దారం అమీర్ బాషా, షమీఉల్లా పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ఇబ్రహీం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ముస్లిం మైనార్టీ నాయకులు ఖదీర్, ఎం.ఎం.రఫీ కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ముస్లిం మైనార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం రాత్రి నరసరావుపేటలో ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ ఇబ్రహీంను హత్య చేయడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వంలో మైనార్టీలకు, సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రఫీ, బాషా, వెల్డింగ్ గైబు, నజీర్, జిలకల బాషా, సర్దార్, మహబూబ్ బాషా, మున్నా, జిలాన్, దాదా పీర్ పాల్గొన్నారు.


కమలాపురం గౌస్ మొహిద్దీన్

ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు

కొండాపురం : మండల పరిధిలోని గండ్లూరు గ్రామంలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికెళ్లారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిహారం విషయంలో [illegible] త్వరగా చెల్లిస్తామని తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ : రాయలసీమ స్థాయి లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని ఎల్.ఎం.సి. మైఖేల్ బాబు గ్రౌండ్‌లో క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా రాయలసీమ స్థాయి లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను జమ్మలమడుగు సి.ఎస్.ఐ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా భూపేష్‌రెడ్డి, సి.ఎస్.ఐ రాయలసీమ డయాసిస్ ఆఫీస్ బేరర్స్ రెవరెండు సాలోమోను బాబు, మేరీ కుమార్, వినయ్‌కుమార్ బాబు, యూత్ లీడర్ ప్రశాంత్ పాల్గొన్నారు. భూపేష్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. టోర్నమెంట్‌లో 50 టీమ్స్ పాల్గొనగా ఉదయం జమ్మలమడుగు జెకె 11, గోరిగనూరు జెసిసి 11టీమ్స్ తలపడగా, జమ్మలమడుగు జెకె 11 టీం గెలుపొందింది. మధ్యాహ్నం ఖాజీపేట11, జమ్మలమడుగు ఇండియా 11 తలపడగా.. ఖాజీపేట 11 గెలుపొందింది. కార్యక్రమంలో సిఎస్ఐ చైర్మన్ శివానాథ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు నెలల్లోనే సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉన్నట్లు పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గిడ్డంగివారిపల్లె గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ముల్లంగి సుధాకర్ రెడ్డి, ముల్లంగి గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, సాగర్ రెడ్డి, రాముడు, రామ్మోహన్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు అరవీ రమేష్, మైనార్టీ మండల కన్వీనర్ [illegible] వలి, వీరబల్ల, మహబూబ్ షరీఫ్, దస్తా రమేష్, పోతిరెడ్డి శివ, పిపి చెంగ్రాయుడు, ఈశ్వరయ్య, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మించడం అభినందనీయం


బస్ షెల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై లక్ష్మీపేట రోడ్డు వద్ద నాటా సభ్యులు ద్వార్శల కొండారెడ్డి రూ.4 లక్షలతో నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల కోసం స్వచ్ఛందంగా బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కొండారెడ్డి సొంత గ్రామం కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయడం హర్షణీయమన్నారు. గ్రామస్తులు కొండారెడ్డి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. నాటా సభ్యులు వైఎస్సార్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆల రామిరెడ్డి మాట్లాడుతూ నాటా తరపున తమకు అందుబాటులో ఉన్న మేరకు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. బస్ షెల్టర్ నిర్మాణానికి ఆర్థికసాయం చేసిన కొండారెడ్డి తండ్రి వీరారెడ్డిని ఎమ్మెల్యే నాటా సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మయ్య, గ్రామ సర్పంచు శ్రీవిద్య, జిల్లా రైతు సలహా కమిటీ సభ్యులు కర్నాటి నారాయణరెడ్డి, నాటా సభ్యులు రాజీవ్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, పార్థసారథిరెడ్డి, సామాజిక కార్యకర్త డి.వెంకటసుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ శేఖర్‌రెడ్డి, నాయకులు శాంతరాజు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు


పులివెందుల : కేక్‌ను మనోహర్‌రెడ్డికి తినిపిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి


జమ్మలమడుగు : రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పులివెందుల నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణ పరిధిలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మధు మోహన్‌రెడ్డి కట్ చేశారు. అనంతరం రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అంతకుముందు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్వమత ప్రార్థనలు చేశారు. వేముల మండల పరిశీలకుడు వేల్పుల రాము ఆధ్వర్యంలో వేల్పుల్లో ఏర్పాటుచేసిన జగనన్న జన్మదిన వేడుకల్లో ఎంపీ పాల్గొన్నారు. యువకులు పెద్ద సంఖ్యలోనే రక్తదానం చేశారు. రాము నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్, అంబకపల్లి బాబురెడ్డి, వైసిపి నాయకులు, కౌన్సిలర్లు రమణ, పార్నపల్లి కిషోర్, ఖాదర్ బాషా, మాజీ రంగనాథస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రిపల్లి సర్వోత్తమ్‌రెడ్డి, కౌన్సిలర్ అరకటవేముల సుజాత, భార్గవి, శైలజ, ఐటిఐ సాయి, చంద్రమౌళి, అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** రక్తదానం చేయడం మహాదానం వంటిదని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్యాంబెల్ హాస్పిటల్‌లో సిఎం జగన్ జన్మించిన ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించి, కేక్ కట్ చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ గౌస్ లాజం, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ బడిగింజల విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ వేల్పుల శివమ్మ, మాజీ వైస్ చైర్మన్ ముళ్ల జానీ, వైస్ చైర్మన్ సింగరయ్య, వైసిపి నాయకులు హనుమంత్‌రెడ్డి, దోడియం విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచు పందింటి మత్తయ్య, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **వేంపల్లె :** ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు వేడుకలను వేంపల్లె ఆయా ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తల మధ్య జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్‌సి సెల్ కన్వీనర్ కమతం రాజా, వార్డు మెంబర్ గణేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. తాళ్లపల్లెలో వైసిపి పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి గంగధర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు దేవస్థానం చైర్మన్ కురాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. వీరన్నగట్టుపల్లె వద్ద వైసిపి నాయకుడు కావలి కృష్ణతేజా ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. వేంపల్లె యువకులు పులివెందులలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, నాయకులు రామగంగిరెడ్డి, గంగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సోమేశ్వరరెడ్డి, కొత్తూరు రెడ్డయ్య, మండల కో-ఆప్షన్ అసనయ్య, వార్డు మెంబర్ ఉమర్ బాషా, ముత్యాల ఆంజనేయులు, ఖలీల్, రామకృష్ణారెడ్డి, శంకరయ్య, షాదీఖానా కమిటీ చైర్మన్ షేక్షావలి, టైల్స్ మౌలా, జాకీర్, గంగధర్, పలువురు నాయకులు పాల్గొన్నారు. **చాపాడు :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజా నాయకుడిగా అందరి మనసులో నిలుస్తున్నారని ఎంపిపి లక్ష్మయ్య, పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లవోలు కాశినాయన వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి వృద్ధుల సమక్షంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ఎస్ఆర్ బాలనరసింహారెడ్డి, నాయకులు అన్నవరం రామ్మోహన్‌రెడ్డి, శాంతరాజు, వెంకట సుబ్బారెడ్డి జయరామిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జయ సుబ్బారెడ్డి, మనోహర్‌రెడ్డి, రామచంద్రయ్య, వెంకటరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు వెంకటయ్య, వృద్ధులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ఉప్పలూరు సచివాలయంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపిపి మునిరాజారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ముద్దనూరు మాజీ సర్పంచు నాగమల్లమ్మ, వైసిపి నాయకులు డాక్టర్ నవజ్యోత్‌రెడ్డి, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, నాయకులు వీరప్రతాప్, కార్యకర్తలు పాల్గొన్నారు. మంగపట్నం సమీపంలో ఉన్న యేసు కరుణాలయం అనాథాశ్రమంలో మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అనాథలకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు జయరాం నాయుడు, భాస్కర్‌రెడ్డి, ఆశ్రమం నిర్వాహకులు ఇమ్మానియేలు, మార్కెట్ కమిటీ మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. **మైదుకూరు :** స్థానిక వనిపెంట రోడ్డుని అంకాలమ్మ దేవస్థానం ప్రాంగణంలో సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ శాఖ ప్రధాన సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, చాపాడు ఎంపిపి లక్ష్మయ్య, బి.మఠం జడ్‌పిటిసి డిసి గోవిందరెడ్డి, బి.మఠం ఎంపిపి వీరనారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** ముఖ్యమంత్రి జగన్ జన్మదిన కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో అగ్రహారం సహకార సంఘం అధ్యక్షుడు, మండల వైసిపి నాయకులు పివి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **కొండాపురం :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు కొండాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పంచారు. రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ భర్త వి.రఘునాథరెడ్డి మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతా రాజారెడ్డి, అనంతపురం పెద్దిరెడ్డి, తిమ్మాపురం శేఖర్, మండల ఉపాధ్యక్షుడు కెవై చంద్రశేఖర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కోడూరు రామసుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** స్థానిక వైసిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైస్ చైర్మన్ జైబున్నిస్సా ఆధ్వర్యంలో 12వ వార్డు ప్రజల మధ్య కేక్ కట్ చేశారు. వార్డు ఇన్‌ఛార్జి యూసఫ్ పాల్గొన్నారు. సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు దివాకర్ రెడ్డి, షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో నిడుజివ్విలోని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ వై.విజయ లత డేవిడ్ జగనన్న కాలనీలోని లబ్ధిదారుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ విజయబాబు, హౌసింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కడప నగరంలో..** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ పుట్టినరోజు సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష, వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, వైసిపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బుధవారం వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. అంధుల పాఠశాల నందు టీచర్ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. పాల్గొని అనంతరం చిన్నారులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు నాయకురాలు రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్ కుమార్,డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి-వైఎస్సార్సీపీ నాయకులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, షఫీ, ఎల్లారెడ్డి ,కిరణ్ ,షంషేర్ ,కొండయ్య ,వినోద్ మియా, జఫరుల్లా,అహ్మద్ పాల్గొన్నారు. అనంతరం 8వ డివిజన్ ఇన్‌ఛార్జి బాలకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో 50కేజీల కేక్‌ను వైసిపి నాయకులు కట్ చేసి అందరికి పంచిపెట్టి, ఒకరినొకరు తినిపించుకున్నారు. కటింగ్ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **స్థానిక జిల్లా హెడ్ పోస్టాఫీసు కూడలిలోని** వైఎస్ఆర్ విగ్రహానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా నివాళులర్పించారు. అపూర్వ ఫంక్షన్ హాలులో మేయర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం, రక్తదాన శిబిరం, చీరెలు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే నూర్జహాన్ కల్యాణ మండపంలో పేదలకు బెడ్ షీట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. **కడప నగరం డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌లో** సీఎం జగన్ మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకలు పాస్టర్ల నడుమ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ పులి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. డిప్యూటీ సీఎం అంజద్ భాష కేక్ కట్ చేసి, పలువురికి స్వీట్ తినిపించి, పాస్టర్లకు వస్త్రాలు పంపిణీ చేశారు. బిషప్ దానియేలు, సామ్యూల్ బాబు, కృపా కాలనీకి చెందిన న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ పాస్టర్ పి.మహేష్, షద్రక్ రాజ్, వినోద్, డేవిడ్ రాజ్, జాన్, విజయ్ శేఖర్ పాల్గొన్నారు. **బాలింతలకు బ్రెడ్లు పాలు పండ్లు** సిఎం వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా జగనన్న వీరాభిమాని యువ ఆడిటర్ పఠాన్ తౌహిద్ ఖాన్ ఆధ్వర్యంలో రిమ్స్ హాస్పిటల్ లోని మెటర్నిటీ వార్డులో ఉన్న దాదాపు 150 మంది బాలింతలకు బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైసిపి యువ నాయకులు అహ్మద్ బాషా, పఠాన్. షరీఫ్ ఖాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ తౌహిద్ ఖాన్ మిత్ర బృందం ఎస్ఆర్పి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రదీప్, కలీమ్, ఇలియాస్, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు విష్ణు, ఆడిటర్ శివ, విజయ్, తన్వీర్ పాల్గొన్నారు. **కాశినాయన :** వైసిపి మండల కన్వీనరు నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని బాలమ్మ సత్రంలో అనాథల సమక్షంలో ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం వారికి అన్నదాన కార్యక్రమం చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సత్యనా రాయణరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **పోరుమామిళ్లటౌన్ :** కృష్ణ శారద కళాశాలలో డాక్టర్ డి. మార్కారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాపరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి. జయప్రద, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి శారదమ్మ, పోరుమామిళ్ల జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపిలు సి.ఎం. బాష, వాలంటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ఖాజీపేట : కేక్ కట్ చేస్తున్న రాఘవరెడ్డి


కాశినాయన : అన్నదానం చేస్తున్న విశ్వనాథరెడ్డి


కడపలో ఆస్పత్రిలో బాలింతకు పండ్లు పంపిణీ చేస్తున్న అహ్మద్‌ఖాన్, ఆడిటర్ షరీఫ్‌ఖాన్

ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

-పట్టణ అధ్యక్షులుగా ఆదాము, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు



ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటీయూ అనుబంధం) నూతన కమిటీని పట్టణ మహాసభలో ఎన్నుకున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా శివ నారాయణ, పట్టణ అధ్యక్షులుగా ఆదాము, పట్టణ ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌రెడ్డి, కార్యదర్శులుగా బాబు, కమాల్ సాహెబ్, సామెల్, ఉపాధ్యక్షులుగా దాసు, పెద్ద రెడ్డెప్ప, దస్తగిరి, మారెన్న, సహాయ కార్యదర్శిగా దాసరి విజయ్, దైవవర్ణం, ఏసన్న, సభ్యులుగా పండు, నరేంద్ర, రాజు, విద్యాసాగర్, సుధాకర్, శ్యామ్‌సన్, నాగేష్, కిరణ్, మునిస్వామి, ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ మాట్లాడుతూ ఆటో కార్మిక సమస్యలపై నిర్విరామ పోరాటాలు సాగిస్తామన్నారు. తమను ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

కార్పొరేట్ తరహా విద్యాబోధన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ తరహాలో రూపుదిద్దుకున్నాయని, సిఎం జగన్ విద్యా రంగంపై ప్రత్యేకదృష్టి సారించి విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జడ్‌పి బాలిక ఉన్నత పాఠశాలలో బుధవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ట్యాబ్‌లను అందజేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. అనంతరం జగన్ జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ డి.గంగాధర్‌రెడ్డి, జడ్‌పి కో- ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, స్థానిక నాయకులు బిఎంబి బాషా, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు పివి రాఘవరెడ్డి, ఎంఇఒ నాగ స్వర్ణలత, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అవినీతి గురించి మాట్లాడే హక్కు డిఎల్‌కు లేదు

ప్రజాశక్తి - మైదుకూరు

అవినీతి గురించి మాట్లాడే హక్కు మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డికి లేదని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బైజూస్ అనేది మంచి విద్యనభ్యసించే కార్యక్రమమని తెలిపారు. సిఎం జగన్ ముఖ్యమంత్రి అయినా కొన్ని మాసాల్లో అకడమిక్ సంవత్సరాల్లో కరోనా కారణంగా స్కూళ్లకు వెళ్లలేక ఆన్‌లైన్ క్లాసుల్లో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు నష్టపోయారన్నారు. ఎపిలో ట్యాబ్ డిస్ట్రిబ్యూషన్ కొన్ని లక్షల మందికి ఇచ్చారన్నారు. దీనిపై అవినీతి ఎక్కడ జరిగిందో డిఎల్ చెప్పాలన్నారు. 2019లో స్వయంగా వైసిపిలో చేరిన మీరు ఆ పార్టీ గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అన్ని పార్టీలను మోసం చేసే మీకు టిడిపి, జనసేన, బిజెపి ఏ పార్టీలో చేరినా వెన్నుపోటు పొడుస్తావనే భయంతో ఎవరు కూడా మిమ్మల్ని పార్టీలో చేర్చుకోరని పేర్కొన్నారు. నిజాయితీపరుడవైతే రాజకీయంలోకి రాకముందు నీఆస్తి ఎంత, తర్వాత వందల కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. హైదరాబాదులో నెలకు రూ.50లక్షలు బాడుగలు తీసుకునే మీరు నిజాయితీ గురించి మాట్లాడడం సరికాదన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

పిహెచ్‌సిల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మోరగుడి క్లస్టర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డబ్ల్యుహెచ్‌ఒ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎస్.ఉప్పలపాడు, గొరిగినూరు, దేవగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలను పిల్లలకు సమయానగుణంగా వేయాలన్నారు. రికార్డులు పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ దీపిక, సిహెచ్‌ఒ రాజేశ్వరి, సూపర్‌వైజర్ ఓబులేసు పాల్గొన్నారు.

త్రీ వీలర్ మోటర్ బైక్ పంపిణీ

ముద్దనూరు : ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత త్రీ వీలర్ మోటర్ బైకులను బుధవారం మాజీ ఎంపిపి మునిరాజా రెడ్డి ఆధ్వర్యంలో ఇద్దరు విభిన్నప్రతిభావంతులకు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వరదారెడ్డి, నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, ఉప సర్పంచ్ వీరాంజనేయ రెడ్డి, నాయకులు విజయానంద్, అమర్ యాదవ్, ప్రశాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో పెరిగిన నేరాలు : పిసిసి

వేంపల్లె : వైసిపి పాలనలో రాష్ట్రం నేరాంధ్రప్రదేశ్‌గా మారిందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల పాలనను జగన్ పాలన మించిపోయిందని విమర్శించారు. నేరాల రేటు 2018లో ఎపిలో 278కాగా 2020లో 453కు పెరిగిందన్నారు. హత్యలు 2020లో 253కాగా 2021లో 956 అన్నారు. ఎస్‌టిలపై దాడులు 2020లో 320కాగా 2021లో 361కి చేరిందన్నారు. ఎస్‌సిలపై దాడులు 2020లో 1950 నుంచి 2021లో 2014కు పెరిగిందన్నారు.ఐపిసి 376 కింద మహిళలపై ఆత్యాచారలు 2019లో 1086, 2020లో 4886కాగా 20021లో 5101కు చేరిందన్నారు. రైతుల ఆత్మహత్యల్లో జాతీయస్థాయిలో రాష్ట్రానిది మూడోస్థానమన్నారు. 2021లో పోలీసు కస్టడీలో మరణాలు సంభవించిన దేశం మొత్తం మీద 32కాగా ఎపిలో అయిదు అన్నారు. 2021లో రాజద్రోహం కేసులు దేశం మొత్తం మీద 76 కాగా ఎపిలో 30అని ఆయన వివరించారు. ఈ ప్రకారం ఎపిలో అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. సెక్స్ వర్కర్లు ఎపిలోనే అధికంగా ఉండడం గర్హనీయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రౌడీ, రాక్షస పాలన సాగుతున్నట్లు తులసిరెడ్డి విమర్శించారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేకదృష్టి పెట్టాలని, మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, చెన్నకేశవ, నరసింహారెడ్డి, బద్రీ, రాఘవయ్య పాల్గొన్నారు.

పుల్లూరులో హెచ్ఐవి వైద్యశిబిరం

ఖాజీపేట : పుల్లూరు దళితవాడలో ఎపి హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బుధ వారం ఉచిత హెచ్ఐవి, ఎయిడ్స్ వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ అయేషా సుల్తాన్ తెలిపారు. వైద్య శిబిరంలో 119 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు, ఇచ్చారని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎస్.అల్లావలి తెలిపారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. 104 డాక్టర్ అర్బజ్‌ఖాన్, ఆరోగ్య విస్తరణ అధికారులు మాచ నూరు రాఘవయ్య, బి.నాగ భూషణం, సిహెచ్‌ఒ వెంకటసుబ్బమ్మ, ఆశ నోడల్ పర్సన్ అరుణ కుమారి, సూపర్‌వైజర్ కృష్ణప్రియ, ఎంఎంహెచ్‌పి మౌనిక, ఎఎన్ఎం వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

వైఎస్ఆర్ జిల్లా, కడపకు చెందిన డోర్‌నెం.305, మల్లెమాల అపార్ట్‌మెంట్, రాజారెడ్డివీధి, C/o దాసరి జీవన్ జయంత్, జాయిస్‌ఫ్లోరాకు చెందిన F1366752 నెంబర్ గల పాస్‌పోర్ట్‌లు పోయినది. రాజారెడ్డివీధి, నుండి 7రోడ్స్ సర్కిల్‌కు ఆటోలో వెళ్తుండగా నా పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ సమాచారం ఇవ్వగలరు. సెల్ నెంబర్ **7989272239.**